ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 31, మార్చి 2023 16 పేజీలు




# జయజయ ధ్వానాల నడుమ జగదభిరాముని కళ్యాణం

## పులకరించిన భక్తజనం

- నేత్రపర్వంగా నీలిమేఘ శ్యాముని కళ్యాణోత్సవం
- అశేష భక్తజనం నడుమ సీతారాముల పరిణయం
- ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రసాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- కళ్యాణంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ దత్తత్రేయ
- నేడు రామయ్యకు సామ్రాజ్య పుష్కర మహాపట్టాభిషేకం
- మరోసారి భద్రాద్రి రామయ్య కళ్యాణానికి సీఎం గైర్హాజరు





**భద్రాచలం,మార్చి30, ప్రభాతవార్త :** దక్షిణఅయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాద్రి దివ్యక్షేత్రంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం వైకుంఠాన్ని తలపించింది. శ్రీరాములోరి కళ్యాణం సందర్భంగా ఆకాశమంత పందిరి, భూదేవంత మండపం, వేదపండితులు మంత్రోచ్చరణలు, శ్రీరామ జయ రామ అంటూ భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఎటు చూసినా భక్తసందోహం నడుమ కన్నులపండువగా మిథిలా స్టేడియంలో ఏకశిల్పకళాశోభిత మండపం శ్రీస్వామి కళ్యాణ శోభతో కళకళలాడింది. శ్రీరామచంద్రుడు అభిజిత్ లగ్నంలో అర్చకులు సీతారాముని శిరస్సుపై జీలకర్ర ఉంచి సీతమ్మ వారికి మాంగళ్యధారణ చేశారు. శ్రీసీతారామంద్రుల వధూవరుల ను చూసి భక్తులు పునీతులయ్యారు. ఈ అపురూప సన్నివేశాన్ని కన్నులారా వీక్షించిన భక్తజనం హృదయాలు ఉప్పొంగాయి. వేదఘోషతో శ్రీరామ నామ స్మరణతో భద్రాద్రి పులకరించింది.

2 లో..







# కళ్యాణం సాక్షిగా కట్టుతప్పిన ఖాకీలు

- కళ్యాణానికి సామాన్యుడిని దరిచేరనివ్వని పోలీసుల అత్యుత్సాహం
- వీఐపీ గేటులో పోలీసు అధికారుల దురుసుతనం
- స్థానిక ఎమ్మెల్యేకూ తప్పని అవమానం
- భద్రాద్రి పట్టణంలో కనిపించని ట్రాఫిక్ నిబంధనలు
- రామాలయం చుట్టుపక్కల స్థంభించిన ట్రాఫిక్‌తో భక్తులకు తీవ్ర అవస్థలు
- మహిళా పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన పై అధికారి





2 లో..

# ఖమ్మం లకారంలో కన్నుల పండుగగా తెప్పోత్సవం



9లో...

- వాడవాడలా ఘనంగా జరిగిన నవమి వేడుకలు
- జిల్లావ్యాప్తంగా మారుమోగిన జైశ్రీరామ్ నామస్మరణం

# జయజయ ధ్వానాల నడుమ జగదభిరాముని కల్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సన్నిధిలో ఈ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. వేకువజామునే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి శ్రీస్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించి అనంతరం ముందుగా 6 గంటలకు స్వామి వారికి తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు, హవనములు, 8.30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. తదుపరి శ్రీసీతారామచంద్రస్వామి వారిని ప్రత్యేక ఆకర్షణగా ముస్తాబు చేసిన పల్లకీపై ఊరేగిస్తూ భాజాబజంత్రీలు, సన్నాయిమేళాల నడుమ, జై శ్రీరాం అంటూ భక్తుల జయ జయ ధ్వానాలు మధ్య కోలాటాలతో మిథిలా స్టేడియం ప్రాంగణానికి తీసుకువచ్చారు. కళ్యాణపీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి వేదపండితులు రామయ్య గుణగణాలను, సీతమ్మ అనుకువ, అందచందాలను వర్ణించారు. అదేవిధంగా సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. మిథిలా స్టేడియం నుంచి శ్రీస్వామి వారి కళ్యాణరాముడిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు మిథిలా ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తరామదాసు చేయించిన బంగారు ఆభరణాలను సీతారామచంద్రలక్ష్మణస్వాముల వారికి ధరింపజేశారు. ఏకశిల్పకళాశోభిత మండపంలో జగదాభిరాముని కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నాం 12 గంటలకు అభిజిత్ లగ్నంకు శ్రీస్వామి వారి కళ్యాణం అత్యంత మనోహర రమణీయంగా జరిగింది. శ్రీసీతారాముల వివాహ మహోత్సవం ఆధ్యంతం. భక్తులు కంటి రెప్ప వాల్చకుండా వీక్షించి తరించారు. పెండ్లికూతురుగా ముస్తాబైన సీతమ్మ తల్లి మేడలో రాములోరు మంగళసూత్రధారణ చేశారు. ఆ దివ్య క్షణాలను కన్నులారా వీక్షించి భక్తులు తన్మయనంతో మునిగిపోయారు. అఖండ కోటి బ్రహ్మాండనాయకుడి కళ్యాణ వైభవాన్ని కన్నులారా చూసేందుకు భద్రాద్రికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ప్రతి సంవత్సరం శ్రీరాముని జన్మదినాన రాములోరి కళ్యాణం నిర్వహించడం, అందుకు గాను మిథిలాస్టేడియంను అంగరంగవైభవంగా ముస్తాబుచేసి



వేదికపై శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసారు. ఆ తరువాత శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య అపురూప ఘట్టాన్ని జరిపించారు. వేదికపై పెండ్లికుమారుడినిగా శ్రీమన్నారాయణ ప్రతిరూపమైన శ్రీరాముడిని, సాక్షాత్తు లక్ష్మీదేవీ ప్రతిరూపమైన సీతాదేవీని పెండ్లికుమార్తెగా దర్శనమిచ్చిన శ్రీసీతారాముల తేజోరూపాన్ని భక్తులు దర్శించుకుని తన్మయత్వంలో మునిగిపోయారు. అదేవిధంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, శ్రీశ్రీశ్రీత్రిదండీ చిన్నజీయర్ స్వామి వారి శ్రీరామభక్తి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ .. ఈ రోజు నిర్వహించిన మహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ మహోత్సవం 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చేదని, అందుకే ఈ మహోత్సవాన్ని వసంతపక్ష పుష్కరోత్సవములుగా పిలువబడుతుందని, అంతేకాకుండా సీతమ్మ తల్లి కూడా త్రేతాయుగంలో ఇదే రోజు జన్మించారని భక్తజనులకు వివరించారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారం, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, ఎమ్మెల్సీలు తాత మధు, వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి నవీన్‌రావు, జిల్లా న్యాయమూర్తులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, భద్రాద్రి ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**–ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

ప్రభుత్వం తరుపున శ్రీసీతారామస్వామి కళ్యాణమహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయ, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, శ్రీభక్తరామదాసు 10వ తరం వారసులు, తూము నర్సింహాదాసు వారసులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, అనుదీప్ దురిశెట్టి, జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీలు కలిసి పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీశ్రీశ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి పట్టు వస్త్రాలను సమర్పించారు. అదేవిధంగా జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తరుపున కుటుంబీకులు పట్టువస్త్రాలను స్వామి వారికి సమర్పించగా భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో భద్రగిరి మారుమ్రోగింది. భద్రాద్రి శ్రీసీతారాముల ఆలయ ప్రాంగణంలో పాటు భద్రాచల పురవీధులు అన్ని భక్తులకు కిక్కిరిసిపోయింది. ఇంతటి మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక దేవాదాయ శాఖ మంత్రి తప్ప .. ముఖ్యమంత్రితో సహా ఏ ఇతర మంత్రులు రాకపోవడం భక్తులను, హిందూ ధార్మిక సంస్థలను ఆశ్చర్యానికి గురి చేసింది. భద్రాద్రి రామాలయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**–నిరుత్సాహ పరిచిన సీఎం కేసీఆర్ గైర్హాజరు**

గత 9 సంవత్సరాల తరువాత శ్రీసీతారాముల కళ్యాణానికి సీఎం కేసీఆర్ వస్తున్నారనే వార్తలతో దేవాదాయ, జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. భద్రాద్రి రామాలయం అభివృద్ధికి గతంలో ప్రకటించిన రూ.100కోట్ల నిధులు సీఎం పర్యటనతో విడుదల అవుతాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి చెందుతుందని రామభక్తులు వెయ్యి కళ్ళతో ఎదురుచూశారు. వారి ఆశలను నిరాశలు చేస్తూ సీఎం శ్రీస్వామి వారి కళ్యాణానికి రాకపోవడంతో తీవ్ర నిరాశకు, నిస్పృహకు లోనయ్యారు. కొంతకాలం నుండి కేంద్రమంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరామనవమి వేడుకలకు వస్తారని, వారి దృష్టికి భద్రాద్రి సమస్యలను తీసుకెళ్ళి సమస్యల వలయం నుండి భద్రాద్రి కాపాడవచ్చునని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన దీక్షలు చేస్తూ ఒక ఉద్యమంలో కొనసాగించారు. కానీ సీఎం కేసీఆర్ కానీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు కానీ ఎవరు ఈ వేడుకలకు హాజరుకాకపోవడంతో సమస్యల సుడిగుండం నుండి భద్రాద్రిని కాపాడేవారే లేరని భద్రాద్రి వాసులు వాపోతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని చేసిన ఉద్యమంలో ఆనాడు కేసిఆర్ భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అని పలికి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచినా భద్రాద్రి రాముడి గురించి కానీ, రాముల వారి ఉత్సవాలు గురించి కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి రామాలయానికి, భద్రాచలం సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నానని ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో శూన్యమని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. గురువారం జరిగిన శ్రీసీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం నాడైనా ముఖ్యమంత్రి రాక ద్వారా పరిష్కారం దొరుకుతుందని ఆశించిన భద్రాద్రి వాసులు, రామభక్తుల ఆశలను నిరాశలు చేసి గైర్హాజరైన సీఎం తీరుపై హిందూ ధార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**–నేడు సామ్రాజ్యమహాపుష్కరపట్టాభిషేకం**

**–హాజరుకానున్న గవర్నర్ తమిళ్‌సై**

నేడు శ్రీరామచంద్రుని సామ్రాజ్య పుష్కర మహాపట్టాభిషేకం అంగరంగవైభవంగా జరగనుంది. ప్రతి ఏటా శ్రీసీతారాముల కళ్యాణం మహోత్సవం జరిగిన మరుసటి రోజు శ్రీస్వామి వారి పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కానీ 12 సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే పుష్కర పట్టాభిషేకం ఈ సంవత్సరం జరగడం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇట్టి పుష్కర మహా పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సైసౌందరరాజన్ హాజరు కాబోతున్నారు. పుష్కరమహాపట్టాభిషేక మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించడానికి అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహోత్సవం అనంతరం గవర్నర్ తమిళ్‌సై దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంను సందర్శించనున్నారు.

**–భక్తులపై వెల్లువిరిసిన మానత్వం ...**

వివిధ ప్రాంతాల నుంచి శ్రీరామనవమి వేడుకను కన్నులారా వీక్షించడానికి వచ్చిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, కులసంఘాలు, వ్యాపార సంఘాలు, మహిళా సంఘాలు భద్రాచలం యొక్క ప్రధాన కూడళ్లలో ఉచిత భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, పానకం, పులిహోర, దద్దోజనం, మంచినీళ్ళ బాటిళ్ళులను పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందజేశారు. పోలీసు యొక్క ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఈ తిరు కళ్యాణ మహోత్సవం జరిగే విధంగా పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశారు.

# కళ్యాణం సాక్షిగా కట్టుతప్పిన ఖాకీలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణం ఆధ్యాత్మికతకు నిలయంగా మారి గురువారం అత్యంత వైభవోపేతంగా శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవం జరిగింది. ఈ మహోత్సవాన్ని తిలకించేందకు వేలాది మంది భక్తులు భద్రాచలం ఒక రోజు ముందుగానే చేరుకున్నారు. గత నెల రోజుల నుండి బ్రహ్మోత్సవాలలో భాగమైన శ్రీరామనవమి, పుష్కర మహాపట్టాభిషేకం దిగ్వి జయంగా నిర్వహించాలని జిల్లా మంత్రి, జిల్లా ఉన్నతా ధికారులు సమావేశాలు నిర్వహించారు. అనేక దఫాలు గా జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు క్షేత్ర పరిశీలన చేసి భక్తులకు స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, గత ఉత్స వాల్లో జరిగిన తప్పిదాలు పునరావృత్తం కాకూడదని ఆదేశాలు జారీ చేశారు. కానీ శ్రీరామనవమి కళ్యాణం మహోత్సవంలో మిథిలా స్టేడియం మొదలుకుని భద్రాచలంలోని ప్రధాన వీధుల వరకు ప్రతి విభాగం లోను పోలీసు వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. మిథిలా స్టేడియం మొదలు నుండి సూపర్‌బజార్ సెంటర్ వరకు రోడ్డు మధ్యలో సెక్యూరిటీ పేరుతో వాహనాలు నిలిపివేసి సామాన్య భక్తులు కళ్యాణం తిలకించేందుకు వచ్చే అవకాశం లేకుండా ఇబ్బందులకు గురి చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మిథిలాస్టేడియం కళ్యాణ మహోత్సవం జరిగే ప్రధాన గ్యాలరీలు మొత్తం అధికారుల బంధు గణలతో నిండిపోయింది. కళ్యాణ మండపానికి సుదూరంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేయకుండా నేరుగా అనేక వాహనాలు స్టేడియం చుట్టుపక్కల చేరడంతో భక్తులు కళ్యాణం సందర్శించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. స్టేడియంలో ఏర్పాటు చేసిన గ్యాలరీలో ప్రతి చోట కూలర్‌లు, ఎల్‌ఈడీ స్కీన్‌లు ఏర్పాటు చేశామని పలు దఫాలు ప్రకటనలు చేసిన అదికారులు కొన్ని గ్యాలరీల్లో మంచినీటి సౌకర్యం కానీ, కళ్యాణం తిలకించడానికి ఎల్‌ఈడీ సౌకర్యం కానీ, కూల ర్‌ల సౌకర్యం కానీ ఏర్పాటు చేయలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**–వీఐపీ గేటులో పోలీసు అధికారుల దురుసుతనం**

**–స్థానిక ఎమ్మెల్యేకు తప్పని అవమానం ..**

మిథిలాస్టేడియం ప్రవేశం వద్ద ఏర్పాటు చేసిన విఐపీ గేటు వద్ద విధులు నిర్వహించే అధికారులు దురుసుగా ప్రవర్తించడంతో అనేకమంది టిక్కెట్లు తీసుకుని కూడా కళ్యాణాన్ని చూసే భాగ్యానికి నోచుకోలేదు. ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే అదికారులే గుమికూడి భక్తులను కానీ, పాత్రికేయులను కానీ, ప్రజాప్రతినిధులను కానీ దరి చేరనివ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తూ భక్తులను ఇబ్బందులకు గురి చేశారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వీఐపీ ద్వారం వద్దకు రాగా తన ఒక్కడినే అనుమతి ఇస్తామని దంపతులను అనుమతించే ప్రసక్తే లేదని స్థానిక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించిన తీరు స్థానిక ప్రజల మనోభావాలను దెబ్బతిసే విధంగా ఉన్నాయి. దంపతులుగా వెళ్ళి పట్టువస్త్రాలు సమర్పిస్తారనే ఆలోచన కూడా లేకుండా ఒక్కరి కొరకే అనుమతి ఇస్తామంటే అర్థం ఏంటని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఆ ప్రదేశంలో విధులు నిర్వహించే అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించారని మహిళలు అని కూడా చూడకుండా నెట్టి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడెంచల భద్రతతో కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తామని ప్రకటించిన జిల్లా అదికారులు భద్రత వైఫల్యాలు స్పష్టంగా కనిపించాయి. వీఐపీ గ్యాలరీ పక్కనే ఉన్నా జలప్రసాదం ప్రదేశం పక్క భాగం నుండి వందలాది మంది భక్తులు నేరుగా ఉత్తరద్వార దర్శనం వద్దకు చేరుకుని అక్కడి నుండి కింద మిథిలాస్టేడియం ప్రాంతానికి చేరుకున్నారు. ఒక్కసారిగా సామాన్యభక్తులు ఏ విధంగా వీఐపీ సెక్టార్‌లోనికి ప్రవేశించారో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. అంటే భద్రత వైఫల్యాలు ఏ విధంగా ఉన్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చునని పోలీసు అధికారులు, వారి బంధుగణం, కళ్యాణాన్ని తిలకించాలనే ఉత్సాహం తప్ప భద్రత ఏ విధంగా కల్పించాలనే అంశంపై విఫలమైయ్యారని భక్తులు మండిపడుతున్నారు. పరిస్థితిని గమనించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని భక్తులతో మర్యాదపూర్వకంగా నడుకుంటూ సున్నితంగా భక్తులను ఆ ప్రదేశం నుండి ఉత్తర ద్వార దర్శనం వద్దకు చేరి పరిస్థితిని అందుబాటులోకి తీసుకువచ్చారు.

**–భద్రాద్రి పట్టణంలో కనిపించని ట్రాఫిక్ నిబంధనలు**

భద్రాద్రి శ్రీరామనవమికి వచ్చే భక్తులను అంచనా వేసి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో పోలీసు సిబ్బంది విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండుటెండలో గంటల తరబడి ట్రాఫిక్ జాం అయ్యి పాత మార్కెట్ నుండి బ్రిడ్జి వరకు భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోలీసు అధికారులు తమకేమి పట్టనట్లు అనేక చోట్ల చోద్యం చూస్తూ ఉండిపోయారు. కార్లు, ఆటోలు నేరుగా రామాలయం పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ చేయడం, నడవడం వలన నడిచి వెళ్ళే భక్తులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతూ రాకపోకలు స్థంబించిపోయాయి.

**–మహిళా పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన పై అధికారి**

మిథిలాస్టేడియంలో కళ్యాణం జరిగే ప్రదేశంలో విధులు నిర్వహించిన సీ.ఐ స్థాయి అధికారి ఇటు భక్తులపైన, తన శాఖకు సంబందించిన మహిళలపై దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేల రూపాయలను ఖర్చు చేసి దర్శనం టిక్కెట్లు పొంది కన్నులారా రామయ్య తండ్రి కళ్యాణం చూద్దామని మిథిలా స్టేడియానికి చేరుకుంటే పోలీసు అధికారి యొక్క చేష్టలతో తీవ్ర మనోవేధనకు గురయ్యామని, అనేక మంది భక్తులు వాపోయారు. పై అధికారి చులకన చేస్తూ మహిళలు అని కూడా చూడకుండా చేతులు వేసి నెట్టడం, ఎండ తీవ్రతను తట్టుకోలేక చలువ పందిళ్ళ కింద ఉంటే అసభ్య పదజాలంతో దుర్భాషలాడటం, తట్టుకోలేక అనేక మంది సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఇటువంటి సునితమైన ప్రదేశాలలో విధులు నిర్వహించే అధికారుల యొక్క మనస్థత్వాలను కూడా దృష్టిలో పెట్టుకుని విధులు కేటాయించాలని లేకపోతే భక్తుల ఆగ్రహానికి లోనవ్వల్సి వస్తుందని ధార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పుల్లయ్య బంజర్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త

శ్రీరామ నవమి వేడుకలను కల్లూరు మండల పరిధిలోని గ్రామాల్లో వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసిన అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ఆశీర్వాదాలు పొందారు. సీతారాముల కళ్యాణాన్ని ప్రత్యక్షంగా జరుపుకున్నారు. రామాలయ ఆవరణలో ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లం పానకం పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు గ్రామ గ్రామాన ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పుల్లయ్య బంజర్‌లో అర్చకులు కృష్ణమూర్తి, ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పెద్దబోయిన నారాయణరావు దంపతులు, శివ లీల కృష్ణ దంపతులు, బుర్రి లక్ష్మీనారాయణ దంపతులు, సిద్ధు దంపతులు, వంగల వేణు దంపతులు పీటలపై కూర్చున్నారు. అనంతరం సీతారాముల స్వరూపాలతో పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు, ఆలయ కమిటి, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 1200 మంది భక్తులు పాల్గొన్నారు.

# దత్తసాయి మందిరంలో ప్రత్యేక పూజలు





వైరా, మార్చి30,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దత్తసాయి మందిరం నందు గురువారం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తసాయి మందిరంలో బానోతు మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, మాదినేని నాగరాణి, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, యంద్రాతి గోపాలరావు, విలాసాగరం నరేష్, నారపోగు కిరణ్, పసుపులేటి సురేష్, ముదిగొండ పుల్లయ్య, రంగా సత్యనారాయణరెడ్డి, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళగూడెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం తాళ్ళగూడెం అభయాంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకల సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా పీటల మీద బొల్లు శ్యామ్, లక్ష్మీ, బొల్లు ప్రదీప్, శ్వేత దంపతులు కూర్చున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ బొల్లు వెంకటేశ్వర్లు, బొల్లు శ్యామ్‌ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గ్రామకమిటీ చైర్మన్ మద్దినేని నర్సింహారావు, సర్పంచ్ లకావత్ సునీత, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, బాలబోయిన వేలాద్రి, గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకటనర్సయ్య, నల్లమోతు నరేష్, నగేష్, అంగడాల నరేష్, బొల్లు వెంకటేశ్వర్లు, పుచ్చకాయల ప్రభాకర్, బొల్లు మన్మధరావు, దాస్యం రమేష్, పోట్ల జగ్గయ్య, సురేష్, నల్లమోతు రామారావు, రవి, రంగారావు, బొల్లు రాఘవయ్య, కంపపాటి సురేష్, నల్లమోతు పెద్దబుచ్చయ్య, బొల్లు జనార్దన్, నల్లమోతు వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాసరావు, పుచ్చకాయల వెంకటయ్య, గణేష్, గోకర ఉపేందర్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:

సీతారాముల కళ్యాణంను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కామా సీతారాముల సెంటర్‌లో గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్ధప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కమిటీ సభ్యులు కన్నమాల చెన్నయ్య, కామ వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకన్న, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, మంద మధు, కన్నమాల ముత్తయ్య, మంచాల రాము, యన్నమాల కృష్ణ, మేదర నాగేశ్వరరావు, మేదర వెంకటేశ్వర్లు, కామా కళ్యాణ్, కన్నమాల రాజు, కామ కళ్యాణ్, మేదర వాసు, సాయి, మంచాల వీరభద్రం, మంచాల వెంకన్నపాల్గొన్నారు.





## నేరాలు-దారుణాలు

### విద్యుత్‌షాక్‌కు గురై గేదె దూడ, మేక మృతి

నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:



బోదులబండ గ్రామ వెలుపల గల విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్‌కు ఉన్న ఎర్త్‌వైర్ ఫెయిల్‌తో గురువారం విద్యుత్‌షాక్ గురై గేదె దూడ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే, అంతకు ముందు బుధవారం కూడా ఇదే విధంగా విద్యుత్‌షాక్ గురై మేక మృతి చెందిందని వారు చెప్పారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆంధోళన వ్యక్తం చేసారు.

### ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ జెర్మియాబాబు మృతి

కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త



కల్లూరులోని ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ జెర్మియా బాబు గురువారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్ తదితరులు జెర్మియా బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. జెర్మియా బాబు మృతిపట్ల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

### శ్రీరామ నవమి వేడుకల్లో పూజలు

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:



కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం తండాలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పిఎస్‌ఆర్ యూత్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి అనుచరుడు డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం ప్రారంభించారు. నవమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించినందుకు ఉత్సవ కమిటీకి మల్లిబాబు యాదవ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఉత్సవ కమిటీకి చెందిన భూక్యా సుమన్‌నాయక్, అజ్మీర కుమార్, భూక్యా శంకర్, లావుడ్యా వీరయ్య, విజయ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా మల్లిబాబు యాదవ్ పండితాపురంలో కన్నుల పండుగగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణో ఉత్సవంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వహకురాలు దుర్గమ్మ, గుంటుపల్లి వెంకట్‌రావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, మేకల మల్లిఖార్జున్‌రావు, భూక్యా నాగేంద్రబాబునాయక్, పాటిబండ్ల ప్రసాద్, జన్నారపు లింగయ్య, దేరంగుల తిరపయ్య, బి. అనురాధ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కొమ్మిన్ని పుల్లమ్మ, బత్తుల రాంబాబు, అర్వలాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## పర్ణశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ వినీత్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ శుక్రవారం పర్ణశాల పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వినీత్ .జీ గురువారం సాయంత్రం పరిశీలించారు. పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చిన జిల్లా ఎస్పీ, ఓఎస్డీ పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని, అనంతరం గవర్నర్ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న బందోబస్తుపై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్‌లు సమీక్షించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్, పలువురు పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

సారపాక ప్రభాతవార్త:



దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల క్షేత్రంలో గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవానికి వస్తున్న భక్తుల సౌకర్యార్ధం బూర్గంపహాడ్ మండల మున్నూరుకాపు ఆధ్వర్యంలో సారపాకలో ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని ఖమ్మం ఎంపి వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా సంఘ నాయకులు ఎంపికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, జగభిరాముని కళ్యాణానికి విచ్చేస్తున్న భక్తులకు అన్నదానం అందించడం గొప్ప అవకాశం అని అన్నారు. అనంతరం ఎంపీ చేతుల మీదుగా భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వారాల కనకారావు, ప్రధాన కార్యదర్శి బత్తిన నాగప్రసాద్, వాసుదేవరావు, అంకటుబాబు, గోవింధు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గోనె దారూగ, బెల్లకొండ రామారావు, కనకయ్య, టీ.సత్యనారాయణ, కామేశ్వరరావు, ఆకుల పద్మ, సరోజిని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ కవిత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రి సీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవ సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు జలగం బ్రదర్స్(జలగం చంద్రశేఖర్, జలగం జగదీష్) ఏర్పాటు చేసిన శ్రీరామ ప్రసాద సేవ( అన్నదాన కార్యక్రమం)ను ఎంపీ కవిత,కటికనేని హరిత ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐ నాగరాజు, ఎస్సై సంతోష్‌కుమార్, జలగం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 3000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదానిన స్వీకరించారు.

## రోటర్ క్లబ్ ఆఫ్ విశ్వశ్రీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఆహార పంపిణీ

సారపాక ప్రభాతవార్త:




మండలంలోని స్థానిక ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటర్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆహారం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు సారపాక కూడలి నందు ఫుడ్‌స్టాల్‌ను ఏర్పాటు పులిహోర, మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐటీసీ అడ్మిన్ హెడ్ చంగల్‌రావు చేతుల మీదుగా ఆహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెంగల్‌రావు మాట్లాడుతూ.. వేల ఏర్పాటు చేసి సంతోషంగా ఉందని తెలిపారు. షేక్ భాషా, మందన శ్రీనివాస్, ఖాదర్, ప్రరవతులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ చైతన్యం ప్రసార సేవ సమాజ హెర్బల్ 369 ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ


బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవ సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు శ్రీకృష్ణ చైతన్యం ప్రసార సేవ సహజ హెర్బల్ 369ల సంయుక్త ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లు, మజ్జిగ, మంచినీళ్ల అందించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ నాగరాజు ప్రారంభించారు. సుమారు 1000 మందికిపైగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు హెర్బల్ యాజమాన్యం బజరంగ్దల్ పిచ్చయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరం పూల అలంకరణ అన్నదాన కార్యక్రమం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



జూనియర్ కాలేజీ సెంటర్‌లోని శ్రీ సాయినాధుని మందిరంలో గురువారం శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని బాబా ఆలయం పూలతో అలంకరించారు. ఉదయం బాబా వారికి అభిషేకం అనంతరం స్వర్ణ కిరీటం, స్వర్ణ హారం, స్వర్ణ రుద్రాక్షమాల, నూతన వస్త్రాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో యాత్రికులకు పానకం పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న 1200 మంది యాత్రికులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. శ్రీరామనవమి అన్నదాన కార్యక్రమానికి పలువురి భక్తుల ద్వారా రూ.50వేలు విరాళాలు, అన్నదాన సామాగ్రి, బియ్యం అందినవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, తాత్కాలిక సెక్రటరీ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

చర్ల ప్రభాతవార్త:



జగధాబి రాముని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పాతచర్లలోని శ్రీ భక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రాత్సోరణ మధ్య మధ్యాహ్నం పన్నెండు గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్క గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాంజనేయ స్వామి గుడి పున: ప్రతిష్ఠాపన అనంతరం తొలిసారి జరిగిన కళ్యాణం వీశేషంగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని ఆర్.కొత్తగూడెం, పెదముసిలేరు, మొగళ్లపల్లి గ్రామాలలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చర్లలోని మెయిన్ సెంటర్ రఘు సినిమాహాల్ సెంటర్‌లో భక్తులకు పానకం, పులిహోర పంపిణీ చేశారు. వాణి విద్యానికేతన్ సెంటర్ వెలసిన రామాలయంలో కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిపిఎల్ విజేత దుమ్ముగూడెం

**-రన్నరప్‌గా సిసిప చర్ల**

చర్ల ప్రభాతవార్త:



చర్లలోని గడింకోట క్రీడా మైదానంలో గత పదిహేను రోజులగా సాగిన నాలుగు మండలాల క్రికెట్ పోటీలు గురువారం ముగిసాయి. చర్ల సీసీప దుమ్ముగూడెం జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సిసిప జట్టుపై దుమ్ముగూడెం జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన దుమ్ముగూడెం జట్టుకు రూ.30వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన సీసీప జట్టుకు రూ.20వేల నగదును షీల్డ్‌ను అందజేశారు. విన్నర్స్‌కి, రన్నర్స్ టీమ్‌కి ప్రైజ్ మణీ దుమ్ముగూడెం మండలానికి చెందిన డిఈ కొర్సా నర్సింహారావు నగదును అందించగా విన్నర్స, రన్నర్స టీమ్స్‌కి షీల్డ్స్‌ను బొజ్జా నాగేంద్ర జ్ఞాపకార్థం వారి కుమారులు బొజ్జ సాయిప్రశాంత్, సాయి ప్రణయ్‌లు వితరణ అందించారు. ఈ టోర్నీ విజయవంతానికి నిర్వాహక కమిటీ సభ్యులు కాకి అనిల్, ఆలం ఈశ్వర్, బోళ్ల వినోద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి, ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది పాల్గొన్నారు.




# శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

**ఎర్రుపాలెం, మార్చి 30, (ప్రభాతవార్త):** శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం జమలాపురంలో నిర్వహించబడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు చైత్రశుద్ద నవమి ఉదయం న10గంటలకు లోకకళ్యాణార్థం శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం గురువారం ప్రారంభమైనది. గణపతి పూజ,





పుణ్యాహవచనం, రక్షాబంధనం, సుముహూర్త తలంబ్రాలు వంటి వైదిక ప్రక్రియలను అత్యంత వైభవంగా ఉప్పల మురళీమోహన్‌శర్మ దంపతులచే నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్‌మోహన్‌రావు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణంకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి కళ్యాణోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంనకు వచ్చిన భక్తులు దేవస్థానం నుండి ప్రత్యేక తీర్థప్రసాదములు, మహాఅన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం 5గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారు గ్రామ సేవ, ఊరేగింపు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవలే శ్రీవారి దత్తత దేవాలయమైన వెంకటాపురం శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో కూడా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్‌మోహన్‌రావు, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఉప్పల కృష్ణమోహన్‌శర్మ, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ బుర్రి



శ్రీనివాస్, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్‌శర్మ, అర్చకులు రాజీవ్‌శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా సీతారాముల కళ్యాణం





**మధిర,మార్చి30(ప్రభాతవార్త):** శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవం గురువారం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామివారి దేవాలయం, రైల్వేకాలనీలోని కోందడరామాలయంలో ఘనంగా నిర్వహించారు. రామాలయంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసుల జనార్ధనాచార్యులు, శ్రీనివాసుల రామాచార్యుల చే స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా ఆచార సాంప్రదాయాలకు అనుగునంగా నిర్వహించిన వివాహక్రతువుకు పట్టణంలోని ప్రజలు విశేషంగా హాజరై తిలకించారు. భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ ముహూర్తం అభిజిత్ లగ్నంలో ఈతంతును పూర్తిచేసారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ దంపతులు, మున్సిపల్‌వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత వెంకటరెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేకపట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కళ్యాణానికి హాజరైన భక్తులకు మధిర హెచ్‌పిగ్యాస్‌డీలర్ దోసపాటికళ్యాణి ఆధ్వర్యంలో మజ్జిగప్యాకెట్లను, వర్తకసంఘంకిరాణామర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోరాను పంపిణీచేసారు. భక్తులకు దాతలు స్వచ్ఛంద ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను, వ్యాపారవర్గాలకు చెందిన వారు తమవంతుగా ప్రసాద పంపిణీ చేసారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ యంత్రాంగం ఆలయకమిటి అధ్యక్షుడు పల్లపోతుప్రసాదరావు,కమిటిసభ్యుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. సాయంత్రం స్వామివారికి గరుడసేవను, ఊరేగింపును నిర్వహించారు.

లడక్ బజార్‌లో : పట్టణంలోని లడక్ బజార్‌లో దేశభక్తయువజన సంఘం ఆద్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణతంతును నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని చూసి తరించారు. ఆలయకమిటి ఆద్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లను చేసారు.ఇల్లెందులపాడు గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఇక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో తెదేపా రాష్ట్రఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాథం పాల్గొని ప్రారంభించారు.

మాటూరుపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో గ్రామసర్పంచ్ రావూరిశివనాగకుమారి రాము దంపతుల ఆధ్వర ్యంలో స్వామివారికి వస్త్రాలు,తలంబ్రాలు అందచేయగా, రావూరిశ్రీనివాసరావు దంపతులతో క్రతువును అర్చకులు నిర్వహించారు. అలాగే దెందుకూరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాన్నదానం చేపట్టారు. పెద్దఎత్తున ప్రజలు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే మండల పరిధిలోని పలుగ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను గ్రామాల్లోని ఆలయాల్లో, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికల మీద నిర్వహించారు.

# రైలుకింద పడి వెంకటరెడ్డి ఆత్మహత్య



**ఎర్రుపాలెం, మార్చి 30, (ప్రభాతవార్త):** తొర్లగోపవరం,ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ల మధ్య పెగళ్ళపాడు పై ఓవర్ బ్రిడ్జి కెఎం.నెం. 542/34-543/2 వద్ద డౌన్ లైన్ పట్టాలపై విజయవాడ వెలుతున్న 17207 షిర్డీ విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలు బండి కింద గురువారం మధ్యాహ్నం 3గంటలకు కుడుముల వెంకటరెడ్డి(31) తండ్రి శ్రీనివాసరెడ్డి, మీనవోలెఅ గ్రామం ఎర్రుపాలెం మండలం ఖమ్మం జిల్లాకు అను వ్యక్తి తనకు గల ఆర్థిక ఇబ్బందులు కారణాల వల్ల ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇట్టి కేసును ఖమ్మం జీఆర్పీ ఎస్సై భాస్కర్‌రావు నమోదు పరచగా ఎస్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్పీఎఫ్, మధిర ఇన్‌చార్జీ దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని అన్నం సేవా ఫౌండేషన్ సిబ్బంది మునుగోటి నర్సింహారావు సహకారంతో మధిర ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## దెబ్బతిన్న మొక్కజొన్న పంటల సర్వే పరిశీలన



**బోనకల్, మార్చి 30, (ప్రభాతవార్త):** బోనకల్ మండలంలోని ఆళ్ళపాడు, రాయన్నపేట, ముష్టికుంట్ల గ్రామాలలోని నాకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ పరిశీలించి చేపట్టిన పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా, రైతుల నుంచి సేకరించవల్సిన వివరాలు గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సెంపీడీవో బి వేణుమాదవ్, వ్యవసాయాధికారి ఏ శరత్‌బాబు, వ్యవసాయ విస్తరణాధికారులు సాధన, త్రివేణి,నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాములోరి కళ్యాణం





**బోనకల్, మార్చి 30, (ప్రభాతవార్త):** మండలం పరిధిలోని గురువారం రాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముష్టికుంట్ల బోనకల్లు స్టేషన్ బోనకల్ రైల్వే గేట్ గ్రామాలలో రాములోరి కళ్యాణం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్దలతో పూజాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయా ఆలయ కమిటీ ఛైర్మన్లు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో వెంకటరెడ్డి మృతి

**వైరా, మార్చి30,(ప్రభాతవార్త):** గరికపాడు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి(58) ఖమ్మంలో ఉల్లిగడ్డల వ్యాపారం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి క్యాన్సర్ వ్యాధి బారిన పడటంతో పాటు గుండెపోటు కూడా రావడంతో మృత్యువాత పడ్డాడు. 2021 శ్రీరామనవమి అతని సోదరుడు గరికపాడు సర్పంచ్ శీలం రామకరుణాకర్‌రెడ్డి, అతని భార్య ఇద్దరు కరోనా వ్యాధితో మృతి చెందారు. ఇదే 2023 శ్రీరామనవమి నాడు అతని సోదరుడు అయిన వెంకటరెడ్డి కూడా మృత్యువాతపడటం కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది. తన తమ్ముడు చనిపోవడంతో వారి పిల్లల కుటుంబ బాధ్యతను ఆయనే చూసుకుంటూ ఉండటంతో ఇప్పుడు ఇతని కుటుంబ బానికి, వారి తమ్ముడి కుటుంబానికి అండ కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వెంకటరెడ్డి మృతదేహాన్ని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. కుమారుడు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉండటం వలన తండ్రి కడచూపును కూడా చూసుకోలేని పరిస్థితులు కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు.




# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ టౌన్, మార్చి 30 - ప్రభాతవార్త:

శ్రీరామనవమి సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ రామచంద్రమూర్తి, సీతాదేవి కల్యాణ మంటపాల్లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. పాల్వంచ భజనమందిరం రామాలయంలో, బొల్లోరిగూడెం రామాలయంలో, పురాతన దేవాలయం వద్ద, రాహుల్‌గాంధీ నగర్‌లో, పాత పాల్వంచ ఆంజనేయస్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఈవో రజనీకుమారి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే



ఆచార్యులు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎస్‌పీ నాయుడు, కొత్వాల సత్యనారాయణ, పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, పొందూరి నరసింహారావు, వేణు, గజ్జి శ్రీను, బానయంక్ చారీ, సముద్రాల వెంకటేశ్వర్లు, బాదిశ శంకర్‌రావు, గల్లా శోభన్‌బాబు, హర్ష లు పాల్గొన్నారు.

## స్వామివారి పల్లకి మోసిన చీమల

ఇల్లెందు రూరల్, మార్చి 30 - ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామంలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల వెంకటేశ్వర్లు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని నవమి విశిష్టతను భావితరాలకు వివరించారు. శ్రీరాముడు తండ్రి మాట జవదాటని కుమారుడని, రాజ్యాన్ని రామరాజ్యంగా మార్చిన గొప్ప కలియుగ పురుషుడు శ్రీరాముడని అన్నారు. తను ఎన్నో కష్టాలను ఎదుర్కొని అరణ్యవాసాన్ని పూర్తి చేసుకొని పట్టాభిషేకాన్ని పురస్కరించుకున్న రోజునే మనం శ్రీరామనవమిని జరుపుకుంటామని అన్నారు.

## వాకింగ్ పీపుల్స్ మార్చ్‌లో ఇల్లెందు వాసి

ఇల్లెందు రూరల్, మార్చి 30 - ప్రభాతవార్త:



వాకింగ్ పీపుల్స్ మార్చ్‌లో ఇల్లెందు వాసి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కల్తీ వెంకట్ పాల్గొన్నారు. భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న వాకింగ్ పీపుల్ మార్చ్‌లో తన బృందంతో పాల్గొన్నారు. ఈ వాకింగ్ పీపుల్ మార్చ్‌ని వాయిదా వేసి కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క బెల్లంపల్లి నిర్వహిస్తున్న నవమి వేడుకల్లో పాల్గొన్నారు.

## టిప్పర్ ఓనర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నవమి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:



మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద టిప్పర్ ఓనర్స్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్తున్న ప్రజలకు, భక్తులకు పానకం, మజ్జిగ, పులిహోర అందజేశారు. ఈ కార్యక్రమంలో లాలు, సాయిబాబు, వెంకటేశ్వర్లు, రాము, నాగరాజు, ప్రేంకుమార్, లెనిన్, వరుణ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణంలో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ

పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:

శ్రీరామనవమి రోజున జరుపుకునే సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా పాల్వంచ బొల్లోరిగూడెం కాలనీలోని రామాలయం, మార్కెట్ ఏరియాలోని రామాలయం, సీ కాలనీ గేట్ ఆంజనేయ స్వామి గుడి, నటరాజ్ సెంటర్ ట్రాలీ యూనియన్‌లు ఏర్పాటు చేసిన కల్యాణానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ప్రజలందరూ నవమి పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న 'లవకుశ'లు

పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:



పాల్వంచలోని భజనమందిరం వద్ద ఉన్న దశావతారముల రామాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు లవకుశల వేషధారణలో ఓ ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. పాల్వంచలోని వరలక్ష్మీ మేడం వద్ద చిన్నారులు హన్విత్రశ్రీ, వర్షిత శ్రీలు శిష్యరికం పొందుతున్నారు. కళలు అంతరించిపోతున్న ప్రస్తుత తరుణంలో చిన్నారులు ఇలా ప్రదర్శన ఇవ్వడం చాలా గ్రేట్ అంటూ భక్తులు అంటున్నారు. వినుడు.. వినుడు... రామాయణ గాథ... వినరే మనసారా అంటూ చిన్నారులు ఆ పాటకు రామాయణం గురించి వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.



## పెద్దబజార్‌లో రాములవారి కల్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా**

కొత్తగూడెం టౌన్, మార్చి 30 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగూడెం పెద్దబజార్‌లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎమ్మెల్యే వనమావెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, కౌన్సిలర్ సత్యభామ, కో ఆప్షన్ మెంబర్ దూదల బుచ్చయ్య, వ్యాపార సంఘం నాయకులు పల్లపోతు ప్రేం సాయి, చందా రాంబాబు, పల్లపోతు సాయి, ముక్క మధు, అత్తులూరి అవినాష్, సురేష్ కాంట్రాక్టర్, వందనం మధు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టి విజయలక్ష్మి మృతికి సంతాపం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు సతీమణి కొట్టి విజయలక్ష్మీ గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్నా బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వనమా తనయుడు రాఘవేందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, అన్వర్‌పాషా, దామోదర్, శేషాద్రి వినోద్, పూర్ణ, రాంకోటి, తుంపిరి వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**- రామనామస్మరణతో మారుమోగిన ఆలయాలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**

జూలూరుపాడు, మార్చి 30 - ప్రభాతవార్త:



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం జరిగింది. దేవాలయాల వద్ద ప్రత్యేక చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. మామిడి తోరణాలు కట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పాపకొల్లు, జూలూరుపాడు తదితర గ్రామాల్లో జరిగిన సీతారాముల కల్యాణాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని తిలకించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వెంగన్నపాలెం, పడమటి నర్సాపురం, కాకర్ల, గుండెపుడి, సూరారం, అనంతారం, బేతాలపాడు, అన్నారుపాడు తదితర గ్రామాల్లో రామ కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దశావతారముల దేవాలయంలో ఘనంగా రాములోరి కల్యాణం

## - రాముడు నడయాడిన నేలపై

## కనుల పండువగా నవమి వేడుకలు



**పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:**

అరణ్యవాసి చేసినప్పుడు రాముడు నడిచిన నేలయే ఈ సతారాముల వారి కల్యాణ మహోత్సవం జరిగిన పాల్వంచలోని దశావతారములు గల దేవాలయంలో ఈరోజు జరిగిన సీతారాములవారి కల్యాణ మహోత్సవం ఎండోమెంట్, వర్తక సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. భద్రాచలం క్షేత్రాన్ని మరిపించే రీతిలో ఆలయ వేద పండితులు గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు ఎదుర్కోళ్లు కార్యక్రమం ఆనంద్‌కుమార్ చార్యులు వీరి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు కూడా సుమారు 15 వేల మందికి పైగా దర్శనం చేసుకున్నారు. ఈ కల్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషా, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతిరామలింగం వచ్చారు. వచ్చిన భక్తులకు లోటుపాట్లు రాకుండా మంచినీళ్లు తీర్థం ప్రసాదం పులిహోర పానకం అన్న ప్రసాదం అన్ని కూడా ఎవరికీ ఇబ్బంది కలగకుండా వచ్చిన భక్తులకు అందేలా ఏరఆ్పట్లు చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్‌లు తెలిపారు. సేవాదళ్ సభ్యులు బచ్చు శ్రీనివాస్, డోగిపరినత సతీష్, మాలే రాజేష్, తాటికొండ సురేష్, ప్రవీణ్, అనీల్, కొండ శ్రీనివాస్, బచ్చు రాంకుమార్, కొప్పరపు వీరబాబు, గర్రె శివ, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, పెండ్యాల రోజాలక్ష్మి, వారణాసి వరలక్ష్మి, కల్యాణి, కంటాల వెంకన్న, రాయపూడి ప్రదీప్, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.




## నవమి వేడుకల్లో పాల్గొన్న కోనేరు

**చుంచుపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:**



శ్రీరామనవమి సందర్భగా ధన్‌బాద్, రుద్రంపూర్, గౌతంపూర్‌లోని ఆలయాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో బీజేపీ జిల్లా అద్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. రాములవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి ఎనివాస్, బుగుల రవిగౌడ్, బడే రమేషన, ఓబీసీ మోర్చా రాజుయాదవ్, సత్యనారాయణ, గుగ్తుల తరుణ్, రవీందర్, స్వప్న, మడినడ రాజేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**చంద్రుగొండ, మార్చి 30 - ప్రభాతవార్త:**



చంద్రుగొండ గ్రామంలోని శ్రీ బాప్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఘనంగా శ్రీరామనవమి వేడుకలు పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీరాముల కల్యాణం చూసేందుకు మండలంలోని భక్తులు విధిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. చివరి పండుగ కావడంతో అత్యంత భక్తితో ఉదయాన్నే తలంచుస్నానాలు చేసి ఆలయంలో పలువురు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మండలంలోని బాలికుంట గ్రామంలోని శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాకారంతో శ్రీనివాసరెడ్డి అభిమాని రాందాస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో భక్తులకు పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. అందరినీ ఆకర్షణీయంగా కార్యక్రమం చేయడం జరిగింది. అదే విధంగా మండలంలో ఆయా గ్రామాల్లో ఆలయాల ముందు శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా కల్యాణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

**చుంచుపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:**

మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ప్రముఖ మందిరాల్లో, ప్రధాన కూడలిలో ప్రత్యేక మంటపాలను ఏర్పాటు చేసి వేద పండితులచే వేద మంత్రోత్సవాల నడుమ శ్రీసీతారాముల కల్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలను భక్తులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొని సీతారామ కల్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. వీరి కోసం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బాబూక్యాంప్ రామాలయం గుడిలో, విద్యానగర్ సాయిబాబా గుడి, నందాతండా గుడి, రామాంజనేయ కాలనీ గుడిలో, రుద్రంపూర్, గౌతంపూర్ ఆలయాల్లో మంటపాలను ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులకు పులిహోర, పానకం, మజ్జిగ ప్రసాదాలను అందించారు.



## కులమతాలకు అతీతంగా రామయ్య కల్యాణం

**చుంచుపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:**



గత ఐదు సంవత్సరాల నుంచి కులమతాలకు అతీతంగా సీతారామ కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో కులమతాలకు అతీతంగా సీతారాముల కల్యాణ వేడుకలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో బస్తీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కో ఆప్షన్ మెంబర్ వాడపల్లి జకర్య ఇంటి నుంచి సీతారాముల విగ్రహాలను మేలతాళాల వాయిద్యాలతో ఊరేగింపుగా మండపం వద్దకు తోడుకొని వెళ్లారు. అనంతరం షా వారి ఇంటి వద్ద నుంచి స్వామివారికి వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. అనంతరం వేద మంత్రాలకు పండితులు శ్రీ సీతారామ కల్యాణం జరింపించారు. బస్తీ పెద్దలు దుంపల కోటేశ్వరరావు, పీతాని రమణ, వనమా శ్రీలక్ష్మి, సుధాకర్, ఓంప్రకాష్, కిరణ్, అమర్, మల్లికార్జున్, అనీల్, నాగార్జునరెడ్డి, దుర్గాప్రసాద్, భార్గవ్, రాము, చంటి పాల్గొన్నారు.

## కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:**



మండలంలోని పవన్ కిరాణం వద్ద కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్, ఆర్యవైశ్య మహాసభ లక్ష్మీదేవిపల్లి ఆధ్వర్యంలో నవమి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. భద్రాచంలోని రాములవారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో వచ్చే భక్తులకు పానకం, మజ్జిగ, దద్దోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంంలో కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు కూరా శ్రీధర్, శృతి, కూరా పవన్, వాణి, చారుగుండ్ల నాగేశ్వరరావు, రమేష్, డైమండ్ రావు, పల్లపోతు సాయిబాబా, అన్నవరపు శ్యాం, శ్రీనివాస్, చోటు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎడవల్లి

**చుంచుపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:**



మండలంలోని ధన్‌బాద్, గౌతంపూర్ కాలనీల్లో ఉన్న శ్రీ సీతారామ సమేత కొలువైన ఆలయాల్లో శ్రీ రాముడి కల్యాణ మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. సీతారాముల పవిత్ర బంధం అజరామరమైందని, తరతరాలకు ఆదర్శనీయమైంది సీతారాముల దీవెనలు ఎల్లవేళలా మనందరిపై ఉండాలని దేవుడ్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, సునీల్, బొజ్జ వెంకటస్వామి, బిక్షపతి, సుబ్బారెడ్డి, సమ్మయ్య, ఆకుల వీరస్వామి, శ్రీనివాస్, అచ్చా నాగరాజు, చంద్రగిరి సత్యనారాయణ, కొండ వెంకన్న గౌడ్, మొద్దు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

**జూలూరూడు, మార్చి 30 - ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీ సిరిడీసాయిబాబా మందిరంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి ప్రధాత, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పేరున అర్చన చేయించారు. నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలను అందించాలని, ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు భోగభాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఎల్లంకి సత్యనారాయణ, ఎంపీపీ లావుడ్యా సోనీ, పార్టీ అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్‌కుమార్, మాడుగుల నాగరాజు, తిప్పర్తి శివ పాల్గొన్నారు.





ధర్మో
రక్షతి
రక్షితః

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**- వాడవాడలా ఘనంగా జరిగిన నవమి వేడుకలు**

**- జిల్లావ్యాప్తంగా మారుమ్రోగిన జైశ్రీరామ్ నామస్మరణం**



ఖమ్మం, మార్చి 30 ప్రభాతవార్త: ఖమ్మంజిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఖమ్మంలోని పర్ణశాలలో శ్రీరామనవమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. శ్రీ రాముడు వసంత ఋతువులో చైత్రశుద్ధ నవమి, గురువారము పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో సీతారాముల కళ్యాణం జరిగింది. ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ పర్ణశాల రామాలయంలో ఈ వేడుకలు కమనీయంగా జరిగాయి. అధికార యంత్రాంగం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ చావా నారాయణ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఖమ్మంజిల్లా వాప్యంగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఖమ్మం నగరంలో ఈ వేడుకలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. పర్ణశాల రామాలయంలో ఖమ్మం కార్పొరేషన్ అధికార యంత్రాంగం అత్యంత వైభవంగా నిర్వహించగావేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి కళ్యాణం అనంతరం సీతారామచంద్రస్వాముల వారిని పర్ణశాల నుంచి లకారం ట్యాంక్‌బండ్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. పురవీధుల్లో శ్రీ సీతారామచంద్రులను చూసేందుకు భక్తుల వేలాదిగా తరలివచ్చారు.

**- కన్నుల పండుగగా తెప్పోత్సవం:**

ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్ చెరువులో గురువారం రాత్రి తెప్పోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పోలీస్ భారీ బందోబస్త్ నడుమ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. బాణాసంచా వేడుకల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల తెప్పోత్సవం వేలాది భక్తుల మధ్య కన్నుల పండుగగా జరిగింది. కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు, వివిధ కళాకారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. లకారం చెరువులో కన్నుల పండుగగా జరిగిన తెప్పోత్సవం భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. ఈ వేడుకల్లో బాణాసంచా వెలుగులు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఖమ్మం లకారంలో కన్నుల పండుగగా తెప్పోత్సవం




















## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 30 ప్రభాతవార్త:




శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని చెరువు బజార్ దాసాంజనేయస్వామి, వైరారోడ్ నందు గల జలాంజనేయస్వామి సన్నిధిలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ఆకాంక్షించారు.

## స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో పానకం వితరణ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 30 ప్రభాతవార్త:



శ్రీసీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లోని పెనుగొండ భాస్కర్‌రావు ఇంటివద్ద 11 వార్షిక పానకం వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు చల్లని పానకాన్ని గత కొన్ని సంవత్సరాలుగా మిత్రుల సహకారంతో వితరణ చేస్తున్నామని కన్వీనర్ తూములూరి లక్ష్మీ నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తంభాద్రి సేవా సమితి కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు పల్లా లింగయ్య, గజ్జి సూర్యనారాయణ, సోమారపు సుధీర్, జంగలి రమణ, కుమ్మరకుంట్ల మురళి, బజ్జూరి రమణారెడ్డి, సూరినేటి మల్లేశం, వి.వి. సుబ్బారావు, పెనుగొండ సాయికుమార్, గో సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 30 ప్రభాతవార్త:

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, భాజాభజంత్రీలు, ముత్యాల తలంబ్రాలతో పండుగ వాతావరణంలో కళ్యాణాన్ని జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా జడ్జి లత, టీఎన్జీవోస్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు గుంటుపల్లి శ్రీనివాసరావు, చెరుకూఇ రమేష్, ఏలూరి మధుసూదన్‌రావు, కామ్రేడ్ వెంకటేశ్వరరావు, భవనాసి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.






# కల్యాణం...కమనీయం.....

**అత్యంత వైభవంగా**

**సీతారాముల కల్యాణం**

**కల్యాణాన్ని కనులారా**

**తిలకించిన భక్తజనం**

**అన్నదాన కార్యక్రమాలు**



*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:*

శ్రీరామ నవమి పర్వాదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం అత్యంత అంగరంగ వైభవంగా వేద మంత్రాలతో నిర్వహించారు. మణుగూరు మండలంలోని అన్ని రామాలయాలను అత్యంత సుందరంగా మామిడితోరణాలు, అరటి ఆకులతో కళ్యాణ మండపాలను అలంకరించారు. ప్రతి వాడన శ్రీరాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు అందుకున్నారు. ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్త జనం కోసం చలువ పందిళ్ళును ఏర్పాటు చేసి తరలి వచ్చిన భక్త జనంకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండి ఏర్పాట్లు చేసి మంచి నీళ్లు, బెల్లం పానకం, పులిహోర అందజేశారు. శ్రీరాములోరి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## టెక్నికల్ అసిస్టెంట్ అంత్యక్రియలకు సహోద్యోగుల చేయూత

*అశ్వాపురం,మార్చి30,ప్రభాతవార్త.*



మండలంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో బుధవారం మధిర మండలం మడుపల్లిలో మృతిచెందిన కొండా దామోదర్ కుటుంబసభ్యులకు సహోద్యోగులు అండగా నిలిచారు.గురువారం మృతుని అంత్యక్రియల్లో పాల్గొన్న సహోద్యోగులు మృతుని కుటుంబసభ్యులను ఓదార్చి డీఆర్‌డీపీ కార్యాలయం నుండి 20వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాము,కొడిమెల్ల వెంకటేష్,పిల్లి నాగరాజు,అనిల్‌కుమార్,బెజ్జం రామారావు,శ్రీరామ్ పాల్గొన్నారు.

## ప్రతిపల్లెలో ఘనంగా నిర్వహించిన రాములోరి కళ్యాణం

*అశ్వాపురం,మార్చి30,ప్రభాతవార్త.*



మండలంలోని 24గ్రామపంచాయతీల పరిధిలోని ప్రతిపల్లెలో వున్న రామాలయాలు,అభయాంజనేయస్వామి ఆలయాలలో భక్తులు గురువారం మధ్యాహ్నం 12గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.చింతిర్యాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో, జగ్గారంలోని రామాలయంలో, అశ్వాపురంలోని కోదండ రామాలయంలో, బీజీకొత్తూరులోని ఆంజనేయస్వామి ఆలయంలో,నెల్లిపాకబంజరలోని ఆంజనేయస్వామి ఆలయంలో, మల్లెలమడుగులో నూతనంగా నిర్మిస్తున్న రామాల యంలో జగదభిరాముడి కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు. రాములోరి కళ్యాణంలో మండల ప్రజాప్రతినిధులు,ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీసీ కులగణన చేపట్టాలి : యెర్రా కామేష్

**- బీఎస్పీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

*కొత్తగూడెం, మార్చి 30 - ప్రభాతవార్త:*




దేశ జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో బీసీ కులగణన చేపట్టాలని సంతకాల సేకరణ చేశారు. బీసీ కులగణన చేపట్టకుండా బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్రం బీసీ కులగణన చేసి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కలినపంచాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,




మాలోత్ వీరు నాయక్, శారద, నిహారిక, శాంతి, లక్ష్మీలు పాల్గొన్నారు.

## భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

*కొత్తగూడెం టౌన్, మార్చి 30 - ప్రభాతవార్త:*



కులమతాలకు అతీతంగా పండుగలన్నీ కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతో పాటు భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గురువారం పట్టణంతో పాటు చుంచుపల్లి మండలంలో, ఎంజీరోడ్, పెద్దబజార్, బాబూక్యాంప్, విద్యానగర్, గౌతంపూర్, రుద్రంపూర్, రాంనగర్, రామాంజనేయకాలనీ, బూడిదగడ్డ, రామవరం, గాంధీకాలనీ, నాగయ్యగడ్డ తదితర బస్తీల్లో ఏర్పాటు చేసిన మంటపాల్లో ఆయన స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం పానకం పంపిణీ చేశారు. మహాన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, గెద్దాడు నగేష్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణ చారీ, బానోత్ గోవిందు, బానోత్ లక్ష్మీ, పోలమూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సమాజ సేవలో వాసవి క్లబ్‌లు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 30 ప్రభాతవార్త :*



సమాజ సేవలో వాసవిక్లబ్‌లు ఉండడం అభినందనీయం అని వాసవిక్లబ్స్ డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మన్ డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల అన్నారు. వాసవిక్లబ్ ప్రతాపరుద్రక్లబ్ అధ్యక్షులు లెఫ్ట్‌నెంట్ రాజశేఖరం అధ్యక్షతన గోపాలపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రీజియన్ చైర్మన్ అవగాహన పర్యటనలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను, టీచర్లను సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని, కోవిడ్ అనంతరం డిజిటల్ సాధనాల వాడకం పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చదువుతోపాటు నైపుణ్యాలు పెంచుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రూ.6వేల విలువైన బ్యాగ్‌లను, నోట్‌పుస్తకాలు, స్టేషనరీలను విద్యార్థులకు అందచేశారు. క్లబ్ కార్యదర్శి తేరాల రమేష్‌బాబు, కోశాధికారి ఉప్పుల శివకుమార్, సత్యనారాయణరావు, ధారా సీతారాములు, బొడ్ల మోహన్, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సుచరిత, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్‌ఫండ్

*రాయపర్తి, మార్చి 30, ప్రభాతవార్త*

పేద ప్రజల ఆరోగ్యానికి ఎండగా సీఎం రిలీఫ్‌ఫండ్ నిలుస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు



వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, సర్పంచ్‌లు లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, కొమ్ము రాజు, బద్దం రంగారెడ్డి, బెల్లం యాదగిరి, చందు లింగన్న, పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామచంద్రుల కళ్యాణం

-కళ్యాణ వేడుకల్లో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్-ముత్యాలతలంబ్రాలు సమర్పించిన వెన్నం శ్రీకాంత్‌రెడ్డి దంపతులు





*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం నిత్యం పెళ్లికొడుకులా ముస్తాబై సీతమ్మను పరిణయం ఆడే రాములోరి కళ్యాణ వేడుకలు గురువారం మండలంలోని రెడ్యాల గ్రామంతోపాటు వివిధ గ్రామాలల్లో భక్తిశ్రద్ధల నడుమ కళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని రెడ్యాల గ్రామంలో సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి,బిందు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధల నడుమ సమర్పించారు. ఈ వేడుకలకు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌తోపాటు, కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, ఇతర నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో గత సంవత్సరం వెన్నం శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో తన సొంత వ్యవసాయ భూమిలోనే సొంత ఖర్చులతో నిర్మించిన రామాలయంలో సీతారామ కళ్యాణ వేడుకలను సాయంకాలం భక్తుల కోలాహలాల నడుమ నిర్వహించారు. ముందుగా సీతారాముల విగ్రహ ప్రతిష్టలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకొచ్చి దేవాలయంలో నెలకొల్పారు. అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేసి భక్తిని చాటుకున్నారు. దీంతో ఏ ఇంట చూసినా కళ్యాణశోభ సంతరించుకుంది.

# ఎమ్మెల్యే రెడ్యా మొద్దనిద్ర వీడాలి

-మార్కెట్ కూలీలకు ఇచ్చిన మాట అమలు చేయాలి-కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు రాంచంద్రునాయక్

*డోర్నకల్, మార్చి30, ప్రభాతవార్త*

సర్పంచ్‌స్థాయి నుండి మంత్రిస్థాయివరకు ఆదరిస్తూ గత నాలుగు దశాబ్దాలుగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ ద్వారా ప్రజాప్రతినిధిగా ఎన్నికచేస్తే కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసి పార్టీ పిరాయించిన వ్యక్తికి ఈ ప్రాంత ప్రజలు బుద్ధిచెప్పాలని డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ బాధ్యులు జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని గత నాలుగు సంవత్సరాల క్రితం కూరగాయాల మార్కెట్ నిర్మాణం కోసం ఉన్న మార్కెట్‌కు కూల్చి ఇప్పటికి నిర్మాణం పూర్తికాకపోవడంతో కార్మికులతో మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్నా కురగాయాలమార్కెట్ నిర్మాణం పూర్తిచేయకపోవడం ఎమ్మెల్యే రెడ్యానాయక్ పనితీరు ఎంటో తెలుస్తుందన్నారు.



అంతేకాకుండా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవితలు మాటలకే పరిమితమవుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని వచ్చే ఎన్నికల్లో తగినబుద్ధి చెబుతారని అన్నారు. తనంతరం ఇటీవల ఇల్లుదగ్గమై అనాధలుగా మారిన మున్సిపల్ కార్మికుడు చుక్క వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి జరిగిన విషయాలు తెలుసుకొని కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, వెంకన్న, సుమేత్‌జైన్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎండి ఖాసీం, రామ, ప్రవీణ్‌కుమార్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

*వేములపల్లి, మార్చి 30 ప్రభాతవార్త*

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వేములపల్లి మండలవ్యాప్తంగా సీతారాములకళ్యాణాన్ని అత్యంత వైభవాన్ని, కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయాలవద్ద పెద్ద కళ్యాణ మండపాలు ఏర్పాటుచేసి అందంగా ముస్తాబు చేశారు. సీతారాముల కళ్యాణం కనులారా వీక్షించేందుకు భక్తులు, మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు లడ్డుప్రసాదం, పులిహోర ప్రసాదం, వడపప్పు, పానకం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆమనగల్లుతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన



సీతారాముల కళ్యాణంలో పిల్లల సందీప్, ఎల్లపెల్లి వెంకటేశ్, బంటు రామాంజి, దామెర్ల వెంకటయ్య, నాలాబాలా సత్యం, మధ్యబోయిన శ్రీను, దండం శ్రీను, కృష్ణయ్య, సతీష్, మంగయ్య, యాదగిరి, వాకిటి నరేష్, బంటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలు అందజేయుటకు అమోదం తెలిపి ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా సిఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌ల చిత్రపటాలకు సంఘం అధ్యక్షుడు మాలోతు బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 18సంవత్సరాల నుండి పనిచేస్తున్న 1900మంది ఉపాధ్యాయుల సర్వీసులను ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరణ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాలాజీ, కోశాధికారి శ్రీను, వట్టం శంకర్, యాప సంపత్, కోరం శ్రీరాములు, పడిగా విజయ్‌కుమార్, సంగెం శ్రీనివాస్, హన్మంతు, కిషన్, భరత్, రవి, భారతమ్మ, పుష్పలీల, హైమ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణ వేడుకలు



*డోర్నకల్, మార్చి30, ప్రభాతవార్త*

సీతారామ కళ్యాణ వేడుకలను భక్తులు ఎంతో వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని రైల్వే రామమందిరంలో సీతారాములవారి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రైల్వే అధికారి శివఆంజనేయులు, కనకరాజు, డిజెఎం రావు, శ్రీనివాస్, శివశాస్త్రీ, నవజీవన్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో భక్తులకు అన్నప్రసాదాలతోపాటు త్రాగునీటిని అందించారు. అందించినవారిలో తాళ్లూరి హనుమయూత్ సభ్యులు హనుమ, వేణు, సతీష్, రహీం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏఐసిసి పిలుపుమేరకు నిరసన

*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

దేశంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు నేడు జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం

-పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి, ఎమ్మెల్యేదంపతులు



*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం గురువారం వేదమంత్రోచ్చరణల నడుమ ఘనంగా జరిగింది. రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,సీతామహాలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. కాగా ఉదయమే రామచంద్రస్వామి, సీతమ్మల విగ్రహాలను సన్నాయి వాయిద్యాల మద్య ఊరేగింపుగా రథంపై కళ్యాణ మంటపం వద్దకు తీసుకొచ్చారు. ఆలయ కమిటీ నిర్వహకులు ఎదుర్కొలు కార్యక్రమాన్ని నిర్వహించి సాదరంగా ఆహ్వానించారు. విగ్రహాలను వేదికపై ప్రతిష్టించి కళ్యాణాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 12.30గంటల సమయంలో అర్చకులు వేదమంత్రాల మద్య సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మంత్రి, ఎమ్మెల్యే దంపతులు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఉత్సవకమిటీ చైర్మన్ దంపతులు, తలంబ్రాలను వేసి రాష్ట్ర ప్రజలకు, భక్తులందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కృపాకటాక్షం జిల్లా ప్రజలకు ఎల్లవేళల ఉండాలని కోరారు. అనంతరం వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగాణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మాలే నాగేశ్వర్‌రావు, గద్దె రవి, హోంనారాయణ, మార్నేని వెంకన్న, బొనగిరి గంగాధర్, చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, గుండా రాజశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

## భక్తులకు అన్నసమారాధన

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గురువారం



శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని కెమిలాయిడ్ ౖ ప్రాంగణంలో, డ్రైవర్స్ కాలనీ, వడ్డెరబజార్, శిరిడిసాయిబాబ దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, పాత రామాలయం, అటెండర్ కాలనీతో పాటు మండలంలోని



తిరుమలకుంట, నారంవారిగూడెం, ఆసుపాక, పాపిడిగూడెం, నారాయణపురం గ్రామాల్లో నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆయా దేవాలయాల వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకను ఘనంగా జరిపారు. భక్తుల



సౌకర్యార్థం ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి కల్యాణ క్రతువును వైభవోపేతంగా జరిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు



పానకాలు, పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. పట్టణంలోని పాత రామాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కెమిలాయిడ్స్ తపోవనం, ఫైర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు.

# కన్నుల పండువగా రాములోరి కల్యాణం

*దమ్మపేట, మార్చి 30 ప్రభాతవార్త:*

శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని



గురువారం మండల కేంద్రం దమ్మపేటతో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దమ్మపేటలోని ప్రధాన కూడలి వద్దతో పాటు, సుధాపల్లి, అంకంపాలెం, ముష్టిబండ, పట్వారిగూడెం, తదితర గ్రామాల్లో చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి తెల్లవారుఝామునుండే కల్యాణ వేడుక



కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోక్షారణల మధ్య భక్త



జనసందోహం మధ్య శ్రీ సీతారాముల కల్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు నాయుడుపేట, గణేష్‌పాడు, నాగుపల్లి, చిల్లగుంపు, దమ్మపేట, ముష్టిబండ,



తాటిసుబ్బన్నగూడెంలో జరిగిన కల్యాణ వేడుకలలో పాల్గొన్నారు. కల్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాగా పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# సత్తుపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు





*సత్తుపల్లి,మార్చి 30, ప్రభాతవార్త:*

శ్రీరామ నవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ సీతారమచంద్రస్వామివారి దేవాలయాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా దేవాలయాలను సుందరంగా అలంక రించి భద్రాలంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో అభిజిత్ లగ్నమందు 12. 5 నిమిషాలకు జరిపించినటువంటి కళ్యాణ మహో త్సవ సమయంలో ఇక్కడ కూడా వేధ మంత్రోశ్చ రణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. సత్తుపల్లిలోని కోదండ రామాలయలో జరిగిన స్వామివారి కళ్యాణ వేడుకలో ఎమ్మె ల్యే సండ్ర వెంకటవీ రయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,ఆత్మ చైర్మన్ వనమా వాసులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మండలంలోని కిష్టారం, కాకర్లపల్లి, గంగారం, సిద్దారం, తుమ్మూరు, వేంసూరు మండలంలోని దుద్దుపూడి, కందుకూరు తదితర గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ సీతారామ చంద్రస్వామివారి దేవాలయాలలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. పై మండలాల్లో జరిగిన ఈ నవమి వేడుకలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,ఆత్మ చైర్మన్ వనమావాసు,మాజీ ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పై దేవాలయాల ప్రాంగణాలోల కమిటీల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమాలలో సత్తుపల్లి, వేంసూరు మండల పార్టీల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, పాల నర్సింహారెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, మల్లూరు అంకం రాజు, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపిటీసీ గొర్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మందపాటిశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




## ఘనంగా రాములోరి కళ్యాణం



*అన్నపురెడ్డిపల్లి, మార్చి 30, ప్రభాతవార్త*

శ్రీ సీతారాముల కళ్యాణం గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగింది. రామ నామంతో గ్రామాలు మార్మోగాయి.అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, అబ్బుగూడెం, రాజాపురం, యర్రగుంటలలోని రామాలయాలలో కళ్యాణ వేడుకలు తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. శ్రీరాముని చరితాన్ని భక్తులకు వివరిస్తూ వేదపండితులు శాస్రోక్తంగా స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణాలలో అన్నదాన కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించారు. మండల కేంద్రంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను మండల ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

## రాష్టస్థాయి కోలాట ప్రదర్శన పోటీలకు ఆహ్వానం

*అన్నపురెడ్డిపల్లి, మార్చి 30, ప్రభాతవార్త*

ఏప్రిల్ 1 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు మండల కేంద్రంలో జరిగే శ్రీ అంకమ్మతల్లి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా రాష్టస్థాయి కోలాట ప్రదర్శన పోటీలను నిర్వహించనున్నట్లు గురువారం కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఈ కోలాటప్రదర్శనలో పాల్గొనే బృందాలు (9640863005, 7893457858) ఈ చరవాణీలకు సమాచారం ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని, ఎంట్రీ ఫీజు ఉచితమని, కోలాట బృందీలకు ఉచిత భోజన వసతిని కూడాఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన కోలాట బృంద సభ్యులు అమ్మవారి జాతరలో తమ ప్రతిభనుచూపి మొదటి బహుమతి 20 వేలు, రెండవ బహుమతి 10 వేలు, మూడవ బహుమతి 5 వేలను గెలుచుకోవాలని కోరారు.

## టోల్ టాక్స్ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

*దమ్మపేట, ప్రభాతవార్త:*

ఏప్రియల్ 1వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్ టాక్స్ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో కూకలకుంట నాగబాబు ఇంటివద్ద జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టోల్ టాక్స్ 5శాతం జాతీయ రహదారులపై కేంద్రం పెంచిందని దీనిని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెలే ్య మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు బస్టాండ్ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి పురస్కరించుకొని భద్రాచలంకు అధిక సంఖ్యలో భక్తులు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో వారికి దాహర్తిని తీర్చేందకు గాను కూలింగ్ వాటర్ క్యాన్‌లను నాయకులు టి రవి సహకారంతో బస్టాండ్‌లో ఏర్పాటు చేశారు.

# వైభవంగా జరిగిన శ్రీరామ నవమి వేడుకలు





కారేపల్లి,ప్రభాతవార్త, మార్చి 30

శ్రీరామ నవమి సందర్భంగా మండల వ్యాప్తంగా సీతారామ కళ్యాణ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. మాదారంలోని రామాలయం, కారేపల్లి పెద్దమ్మ తల్లి, సీతారామాంజనేయ ఆలయం, సాయిబాబా ఆలయం, సినిమా హాల్ సెంటర్‌లో రామ్‌విలాస్ కుమారుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు ఎర్రబోడులో సర్పంచ్ దంపతులు కురసం సత్యనారాయణ-కృష్ణకుమారి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం నిర్వహించారు. అప్పాయిగూడెం పంచాయతీ బీక్యాతండా పంచాయతీ రామాలయంలో ఆలయ ధర్మకర్త అజ్మీర బిచ్చానాయక్ ఆధ్వర్యంలో పూజారి ఈశ్వరశాస్త్రి సీతారాముల కళ్యాణం నిర్వహించగా సర్పంచ్ అజ్మీర అరుణ-నరేష్ దంపతులు కళ్యాణం నిర్వహించారు అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, బూక్యా రాజేష్, కరణ్‌సింగ , రాంకీ, నంద్యా, చందర , దేవీలాల్, గుగులోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణే లక్ష్యంగా కంటి వెలుగు

కారేపల్లి,ప్రభాతవార్త, మార్చి 30

అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని గాదెపాడు సర్పంచ కేలోతు స్వప్న సూర్యకుమార్ అన్నారు. గాదెపాడులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దృష్టి లోపాలతో ప్రజలు ఇబ్బంది పడుతూ ఆసుపత్రులకువెళ్లి వేల రూపాయలు



ఖర్చు పెడుతున్నారని గమనించిన సిఎం కెసిఆర్ ప్రభుత్వమే కంటి చూపు పరీక్షలు చేయించాలని కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు చెప్పారు కంటి పరీక్షలు చేయించుకున్నవారికి కళ్లద్దాలను అందజేయడమే గాకుండా ఉచితంగా మందులు



ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రంజిత్,ప్రధాన కార్యదర్శి లావణ్య, కల్పన,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

వైరా, మార్చి30,ప్రభాతవార్త:

వైరా మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభభవంగా కన్నుల పండుగగా జరిగింది. తెల్లవారుజామున సుప్రభాత సేవంతో నక్షత్ర



యుక్త అభిజిత్ లగ్నమున అర్చక స్వాములు శాస్త్రోక్తంగా శ్రీరామచంద్రునికి శ్రీసీతాదేవితో గురువారం మధ్యాహ్నం 12 గంటల 5 నిముషాలకు వైరా మండలంలోని గొల్లపూడి పులిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం, వైరా పట్టణంలోని శ్రీకోదండరామస్వామి దేవాలయం, శాంతినగర్ అభయాంజనేయస్వామి దేవాలయం, హరిహరసుత అయ్యప్ప క్షేత్రం, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో మున్సిపాలిటీ వార్డుల నందు కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపారు. కోదండ రామస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు రాయపూడి వెంకటేష్, రజిని దంపతులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మణికు మారి దంపతులు, మిట్టపల్లి శ్రీనివాస రావు, మంజుల, నూకల శ్రీనివాసరావు, వాణిశ్రీ దంపతులు, అభయాంజనేయస్వామి దేవాల యంలో లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధు, విజయరాణి, సాయిబాబా మందరింలో నంబూరి రామారావు, శ్రీదేవి దంపతులు పీతల మీద కూర్చొని కళ్యాణం నిర్వహించారు. దేవాలయాల్లో కళ్యాణ తిలకించేందుకు అనేక మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎటుచూసినా జై శ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామ జపంతో భక్తజన సందోహం పులకరించింది. రామాలయంలో, స్వచ్ఛంద సంస్థలు, వైష్ణవి మిల్క్, మజ్జిగ ప్యాకెట్లు మంచినీటిని భక్తులకు ప్రసాదాలను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, పద్మావతి దంపతులు అందించారు.అయ్యపనప దేవాలయం పులిగుట్ట లక్ష్మీనర్సింహా దేవాలయం, సాయిబాబా



మందరింలో పానకం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు. సాయిబాబా మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. రామాల యంలో సాయిబాబా మందరింలో వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములునాయక్, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్, బానోతు చంద్రావతి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు, వార్త రిపోర్టర్ కొత్తా వెంకటేశ్వ రరావు, పిసిసి సభ్యులు రాందాస్‌నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, అన్నదాత వెంకటేశ్వరరావు, సంఘిశెట్టి గౌతమి, నూకల ప్రసాదరావు, లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, మిట్టపల్లి రమణ,



ఆలయ చైర్మన్‌లు పొడపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ రాయల నారాయణరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, లగడపాటి బోస్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, రంగా సత్యనారాయణ, పులి కృష్ణార్జునరావు, పెనుగొండ ఉపేంద్రరావు,



చింతనిప్పు వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామ కృష్ణ, రామకృష్ణ, రాయల అన్నపూర్ణ, రాయల విజయలక్ష్మి, కొప్పురావూరి ఝాన్సి తదితరులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా నవమి వేడుకలు

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:

కామేపల్లిలో సీతారాముల కళ్యాణంను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కామా సీతారాముల సెంటర్‌లో గురువారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహిం చారు.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు.




## నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన మాధవరావు

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 30



పార్టీ ఆశయాలను అనుసరిస్తూ నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీకి సేవలందించిన వల్లబనేని మాధవరావు మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు సింగరేణి మండలం విశ్వనాధపల్లికి చెందిన వల్లభనేని మాధవరావు గురువారం మృతి చెందగా సిపిఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నేతలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బాధల పట్ల స్పందించే మాధవరావు ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఎంపిటిసి వద్దె అజయ్‌బాబు, విశ్వనాధపల్లి సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, ఉసిరికాయలపల్లి సర్పంచ్‌బానోతు బన్సీలాల్ నాయకులు మెరుగు సత్యనారాయణ, కె నాగేశ్వరరావు, నరేంద్ర, ముక్కా సీతారాములు, ఏకాంబరం, ఇమ మ్మడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



వైరా, మార్చి30,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పారిశుద్ధ్య పనులను గురువారం పరిశీలించారు. శ్రీరామనవమి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఉదయం 5గంటల నుండి పారిశుద్ధ్య పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపాల్ చైర్మన్ శుభ్రత, పరిశుభ్రత గురించి పారిశుద్ధ్య కార్మికులకు వివరిస్తూ పలు సూచనలు చేశారు. ఎవరు కూడా పారిశుద్ధ్య పనులు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అదేవిధంగా ప్రజలు కూడా పారిశుద్ధ్య పనులు పట్ల బాధ్యతాయుతంగా ఉండి ఎక్కడిపడితే అక్కడ చెత్త వ్యర్థ పదార్థాలు వేయవద్దని వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారునడ ఆఫీసర్ సైదులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సహాయం చేసే స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్‌క్లబ్

వైరా, మార్చి30,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ అంటేనే ప్రపంచవ్యాప్తంగా పేదవారికి కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అని సిపిఎస్ వైరా గుట్టబడి యాజమాన్యం అన్నారు. ఆ సంస్థ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన, విద్యార్థిని, విద్యార్థులకు కంటిచూపుకి పరీక్షలు నిర్వహించడం, కళ్ళద్దాలు ఇవ్వడం, అత్యధిక మార్కులు వచ్చిన పిల్లలకు లాప్‌టాప్‌లు, ఫీజులు కట్టడం వంటి ఎన్నో మంచి పనులు చేస్తూనే ఉందన్నారు. సిపిఎస్ వైరాలో నవోదయ గురుకుల కోచింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు బోధన చేస్తూ ఉన్నామని, ఇది గత పది సంవత్సరాల నుండి జరుగుతుందని, విషయం తెలుసుకొని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు(ఏఎస్ఐ), పతంజలి రమేష్, ఉపేంద్ర, బుచ్చిరామారావు, చింతలపూడి వెంకటేశ్వర్లు కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు సమోసాలు, స్వీట్లు, మిక్చర్ ప్యాకెట్లు, పండ్లు అందజేస్తున్నారు.గురువారం సెలవు రోజు అయినప్పటికీ స్వీట్లు, కారపప్పాస తీసుకొచ్చి దేవుడు లాంటి పసి పిల్లలకు అల్పాహారం అందించారని అన్నారు. ఇలా ప్రతిరోజు కష్టపడి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థులకు సేవ చేస్తున్న లయన్స్‌క్లబ్ వైరా మెంబర్స్‌కు అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావుకి, మా పాఠశాల విద్యా కమిటీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు







*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పినపాకలో ఆలయ కమిటీ చైర్మన్ నర్వనేని లక్ష్మణరావు ఆధ్వర్యంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్ళగా కార్యక్రమా నంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిల్లుపాడు, తల్లాడలోని వడ్డేరాజులు, మాజీ సర్పంచ్ నేరళ్ళ విశ్వనాధం ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ ఈసుబ్ మతాలకు అతీతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని మత సామరస్యాన్ని చాటారు.

## దేవాలయానికి వెండి కిరిటాలు బహుకరణ

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*

శ్రీరామ నవమి సందర్భంగా మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఉన్న శ్రీ రామలక్ష్మణ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన చెరుకూరి గోపాలరావు, చెరుకూరి కుటుంబరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు సోదరులు గురువారం సుమారు రూ. 80 వేలు విలువచేసే వెండి కిరిటాలను స్వామివారికి సమర్పించారు. ఆలయలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఆలయ కమిటి పెద్దలు కళ్యాణపు సత్యనారాయణ, న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఆత్మ డైరెక్టర్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, కళ్యాణపు శ్రీనివాసరావు, కళ్యాణపు కృష్ణయ్య, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి



*పెనుబల్లి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:*

ఏప్రిల్ 5వతేదీన ఢిల్లీలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు తాండ్ర రాజేశ్వరరావు బుధవారం పిలుపునిచ్చారు. మోడీ పాలనలో పేద ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ధర్నా జరుగుతుందని, మోడి పేద ప్రజల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ధర్నాకు పె నుబల్లి మండలం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చర్మాల విఠల్ మాట్లాడుతూ రైతులు మోడి పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, మోడీ పాలనకు వ్యతిరేకిస్తున్నటువంటి ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో మిద్దె స్వామి, చీపి వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో శ్రీ సీతారాముల కళ్యాణం

*కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త*

లోక కళ్యాణార్ధం ప్రతియేటా నవమి రోజున నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలను కల్లూరు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు దాసాంజనేయ రామాలయంలో అత్యంత వైభవోపేతంగా జరిగిన వేడుకలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంతో పాటు అన్ని గ్రామాల్లోని రామాలయాల్లో శ్రీరామ నవమి వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరాస్యాన్ని చాటిన మాజీ సర్పంచ్

*పెనుబల్లి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:*



మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోగల రామాలయంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ రాములోరి కళ్యాణాన్ని నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. ఎస్‌కె. కరిముల్లా ముస్లీం మతానికి చెందిన వాడైనా కుల మ తాలను వీడి గ్రామంలోని ప్రజలంతా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మత సామరస్యాన్ని చాటిని మాజీ సర్పంచ్ ఎస్‌కె. కరిముల్లాను గ్రామస్థులు, భక్తులు అభినందించారు.








## కళాశాల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర



*సత్తుపల్లి,మార్చి 30, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో బండి సోమ కాంతమ్మ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం పరిశీలించారు.సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్,హెటిరో డ్రగ్ అధినేత, టిటిడి సభ్యులు, ఖమ్మం ఎంపి బండి పార్ధసారథిరెడ్డి తన సొంత గ్రామమైన కందుకూరు గ్రామంలో ఆయన తల్లి సోమ కాంతమ్మ పేరిట తన సొంత ఖర్చులతో కళాశాలను నిర్మించడం జరుగుతుంది. ఈ కళాశాల నిర్మాణ పనుల పురోగతి పనులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు.పనుల ప్రణాలికల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర వెంట ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, డిసిసిబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి,మాజీ ఆత్మ చైర్మన్ హరికృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బండి ఉపేంధర్‌రెడ్డి, సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు,ఎంపిటిసి కొమరవరపు భూలక్ష్మీ, రాయల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, తెరగరపు అప్పారావు,గోగులమూడి బాలాజిరెడ్డి, సత్తుపల్లి బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకం రాజు, కొండపల్లి రమేష్‌రెడ్డి, నల్లబోతుల మురళీ, కొక్కెరగడ్డ భూమయ్య తదితరులున్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరికీ ఆహ్వానం తెలపండి



*సత్తుపల్లి,మార్చి 30, ప్రభాతవార్త:*

ఏప్రిల్ 2న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ సమ్మేళనానికి ప్రతి ఒక్కరికీ ఆహ్వానం తెలియజేయాలని తాళ్లమడ గ్రామంలోని బీఆర్ఎస్ మండల నాయకులకు ఆహ్వాన పత్రికలను ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణరెడ్డిలు అందజేయడం జరిగింది. ఏప్రిల్ 2న వాసుగార్డెన్స్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయసమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరికీ ఆహ్వానం తెలియజేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు తాళ్లమడ గ్రామ బీఆర్ఎస్ నాయకత్వానికి వారు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## వరి గడ్డి వాము దగ్ధం

*కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పాటిబండ్ల శ్రీనుకు సంబంధించిన గురువారం పది ఎకరాల్లో గడ్డి పూర్తిగా దగ్ధమైంది. ఆస్తి నష్టం రూ. 75000 వరకు ఉంటుందని పాటిబండ్ల శ్రీను తెలిపారు. ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో జరిగిందని ఆయన తెలిపారు. సత్తుపల్లి నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి స్థానికులు సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెవెన్యూ శాఖ ఆస్తి నష్టాన్ని అంచనా వేశారు. సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, సర్పంచ్ లక్ష్మీ కాంతమ్మతో పలువురు ప్రముఖులు, పాలకవర్గం, గ్రామస్థులు పరామర్శించారు.

# భక్తరామదాసు జన్మస్థలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు అయిన భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలోని భక్తరామదాసు (కంచర్ల గోపన్న) ధ్యాన మందిరం నందు



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వారి ఆధీనంలో గల ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలకు భద్రాద్రి దేవస్థానం తరుపున స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలకు గాను రూ.40వేలు నగదు, ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు, ప్రసాదాలు పంపారు. ఇక్కడి రామదాసు ధ్యాన మందిరం నందు స్వామి వారి కళ్యాణోత్సవంను పురస్కరించుకుని ఎదుర్కోలు కార్యక్రమంను నిర్వహించారు. భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సామిత్రిరమేష్ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామ ప్రముఖులు ఈగ అనీల్‌కుమార్, గెల్లా మహేష్, కనమర్లపూడి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు తదితరులు భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు, స్థానికులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, సంచర్ల దేవిప్రసాదు, రాజపుత్ర సత్యనారాయణసింగ్, వాసం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రీసీతారామస్వామి కళ్యాణోత్సవ వేడుకలను అర్చకులు టి.మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రమేష్, కార్యదర్శి అప్పన ధనుంజయరావు, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, కందిమళ్ళ గోపాలకృష్ణమూర్తి, కనమర్లపూడి శ్రీధర్, షరాబు పవన్‌కుమార్, కందిమళ్ళ హరిబాబు, దోసపాటి చంద్రశేఖర్, మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, నకిరికంటి శ్రీనివాసరావు, వంగవేటి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, బైరాగిగుట్ట వద్ద గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం నందు పట్టణ బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, గ్రామ పెద్దలు తోట వెంకటేశ్వర్లు, గోరెంట్ల వెంకటేశ్వరరావు, పిట్టల వెంకన్న, వంగవేటి పవన్‌కుమార్ ఆదేవాలయం అర్చకుడు ముడుంబై రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక రామాలయం నందు శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతేకాక, గ్రామంలోని వివిధ ప్రదేశాలలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం



వేడుకలు ఘనంగా నిర్వమించారు. అలాగే, కొత్తకొత్తూరు, మంగాపురం, కొరట్లగూడెం, గువ్వలగూడెం గ్రామాలలోను, మండలంలోని వివిధ రామాలయాలు, శ్రీఆంజనేయస్వామి దేవాలయాల నందు శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణోత్సవ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాములోరి కళ్యాణం

*మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త*

ఏకపత్నీవృతుడు, తండ్రి మాట జావదాటని అదర్శపురుషుడు శ్రీరామచంద్రుడు చూపిన దారిలో నేటి యువత పయణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం శ్రీరామనవి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రెడ్డికాలనీలోని సమ్మిడి వనజవీరారెడ్డి కళ్యాణమండపంలో శ్రీరాముని కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అలయకమిటి నిర్వాహకులు అయనకు అలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసిన అయనకు వేదపండితులు వేదమం త్రోచరణల మధ్య అశీర్వచనలు అందజేశారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు సీకరించారు. మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ బత్తుల లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, అలయ కమిటి అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు బొజ్జా మోహన్‌రెడ్డి, గార్లపాటి పండిత్‌రెడ్డి, కందట్ల



అశోక్, అర్థికకార్యదర్శి పుట్టా దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీరామ నవమి పురస్కరించుకొని గురువారం పట్టణం లోని వాడవాడలలా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచరణల నడుమ శాస్త్రోక్తంగా స్వామి వార్ల కళ్యాణం చూసి తరించేందుకు మంటపాల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు రాగా బెల్లం పానకం, పులిహోర, అన్నదానం చేపట్టారు.

**అన్నదానం చేస్తున్న: ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ**

శ్రీరామనవమిని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంలో



నియోజకవర్గ బిఆర్ఎస్ యువ నాయకులు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ పాల్గొని తీర్థప్రసాదాలు సీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌జైలురోడ్డులో గల మహాలక్ష్మి అమ్మవారి అలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువజన నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు సీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోడి వెంకటయ్యయాదవ్, సక్రునాయక్, వార్డు ఇంచార్జ్ ఘంటా శ్రావణ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కృష్ణకాంత్‌నాయక్,

# శ్రీరాముడు చూపిన మార్గంలో పయనించాలి

*త్రిపురారం, మార్చి 30 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురోగ్యాలు, భోగభాగ్యాల తో సౌఖ్యంగా ఉండేందుకు రామరాజ్య స్థాపనే ధ్యేయంగా నీతి, ధర్మాలతో ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. లోక్యాతండా గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమ నూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరేందర్, డిసిసి బి డైరెక్టర్ జయరాంనాయక్, సర్పంచ్ ధానావత్ హన్మంతునాయక్‌తో కలిసి




## కమనీయం.. రమణీయం సీతారాముల కళ్యాణం



*తిరుమలాయపాలెం, మార్చి 30 ప్రభాతవార్త:* శ్రీ రామనవమి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీతారాములు కళ్యాణాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల పరిధిలోని పిండిప్రోలు, తిరుమలాయపాలెం, దమ్మాయిగూడెం, సుబ్లేడు, జల్లేపల్లి, కొక్కిరేణి, బీరోలు, మేడిదపల్లి, కాకరవాయి, సోలిపురంతో పాటు పలు గ్రామాల్లో మండపాలను



ఆకర్షణీయంగా అలకరించి సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరుపుకున్నారు. జల్లేపల్లి గ్రామంలో భాషబోయిన వీరన్న శైలజ దంపతులు పీటలమీద కూర్చుని కళ్యాణాన్ని నిర్వహించారు. మొదట విగ్రహాలను విడిది ఇంటి నుండి మంగళ వాయిద్యాల నడుమ ప్రదర్శనగా మండపం వద్దకు తీసుకొచ్చి వేద పండితులు కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సీతారాములను గ్రామంలోని పురవీధుల్లో ప్రదర్శనగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ.. సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, సీతారాములు ఎప్పటికీ ఆదర్శ దంపతులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలు..మహా అన్నదానం



*త్రిపురారం, మార్చి 30 ప్రభాతవార్త*

అదర్శ సమేత శ్రీరామచంద్ర ప్రభు కళ్యాణ వేడుకలు గురువారం మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో కన్నుల పండుగగా, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే శ్రీరాములోరి కళ్యాణం ఊరువాడ అత్యంత భక్తిశ్రద్ధలతో వేదపండితుల వేదమంత్రోచరణల మధ్య అశేష భక్తజన కోటి మధ్య నిర్వహించారు. కోళ కళ్యాణార్థ నిర్వహించే నవమి వేడుకలను మండ లంలోని పలు గ్రామాల్లోని రామాలయాలను సుందరంగా అలంకరించి, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దాతల సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల


# కమనీయం.. శ్రీసీతారాముల కళ్యాణం

**-పర్ణశాలలో వైభవోపేతంగా శ్రీసీతారాముల కళ్యాణం**
**-కళ్యాణాన్ని తిలకించేందుకు తరలివచ్చిన భక్తజనం**
**-జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ మారుమ్రోగిన ఆలయ పరిసర ప్రాంతాలు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం గురువారం వైభవోపేతంగా జరిగింది. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తజనం పర్ణశాలకు తరలివచ్చారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీరామనవమి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహించే విధంగానే పర్ణశాలలో కూడా స్వామి వారి కళ్యాణం నవమి రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. భద్రాచలం దేవాలయానికి అనుబంధంగా ఉన్న పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం ప్రక్కనే కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో అలంకరించి భక్తులు వీక్షించే విధంగా చలువ పందిళ్ళు శామియానాలం నిర్వహించారు. ఉదయం మూలవరులకు కళ్యాణం నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకీపై కళ్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు. ఉదయం 10 గంటల నుండి స్వామి వారి కళ్యాణ తంతు నిర్వహించారు. అభిజిత్ లగ్నమందు జిలకర్రబెల్లం తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, కళ్యాణ మండపం వద్ద జై శ్రీరాం జైజైశ్రీరాం అంటూ నినాదాలతో పర్ణశాల పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. దుమ్ముగూడెం మండల అధికారులు తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు శానిటేషన్ పనులను నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పర్ణశాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. స్నానఘట్టాల వద్ద భక్తులు స్నానమాచరించే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పర్ణశాలకు వచ్చే యాత్రికులకు, భక్తులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆధ్వర్యంలో భక్తులకు బెల్లం, పానకం, మజ్జిగను సరఫరా చేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలను పంపిణీ చేశారు. శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.







## నేడు పర్ణశాలకు గవర్నర్ తమిళసై రాక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్ శుక్రవారం సందర్శించనున్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో జరిగే శ్రీరామ పుష్కర పట్టాభిషేకానికి విచ్చేయనున్న గవర్నర్ అక్కడ పట్టాభిషేకం తిలకించిన అనంతరం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 .45 నిమిషాలకు గవర్నర్ పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో మునుపెన్నడూ శ్రీరామనవమికి గాని, శ్రీరామపట్టాభిషేకానికి గాని గవర్నర్ వచ్చిన దాఖలాలు లేవు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి వచ్చి శ్రీరామపట్టాభిషేకాన్ని తిలకించి వెళ్ళేవారు. కానీ ప్రస్తుత గవర్నర్ తమిళసై దుమ్ముగూడెం మండలం పర్ణశాలను సందర్శించిన ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో 1986వ సంవత్సరంలో ఆనాడు సంబవించిన గోదావరి వరదల సమయంలో అప్పటి గవర్నర్ కుముద్‌బెన్‌జోషి దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కానీ పనిచేసిన గవర్నర్‌లు ఎవ్వరూ దుమ్ముగూడెం మండలంలో పర్యటించలేదు. దీంతో తమిళసై పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ .జీ ఓఎస్‌డీ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

## వెల్లువిరిసన మానవత్వం

**-రామభక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ చేసిన స్వచ్ఛంద సేవాసంఘాలు**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గురువారం జరిగిన శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం విచ్చేసిన భక్తజనానికి అనేక మంది స్వచ్ఛంద సేవా సంఘాలు, వ్యాపార సంఘాలు, మిత్ర బృందాలు అన్న దానం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ, వడపప్పు, పులిహోర, పెరుగన్నం, పానకాల పంపిణీ వంటి కార్యక్రమాలు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోనే ఉదయ భాస్కర్ సెంటర్ నందు అబ్దుల్ కలాం ఫౌండేషన్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో షర్బత్ తేనేటి పానీయంను భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.కే.మస్తాన్, ఉస్మాన్, ఇమామ్, ఖలీల్, రబ్బాని, అలీ, సాదిక్, పాషా, ఇలహి బక్షి, జలీల్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా భద్రాచలం సిఐటియు అనుబంధ సంఘాలు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ యూనియన్ సిఐటియు, రాడ్ బెండింగ్ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియర్ సిఐటియు, సెంట్రింగ్ ఓనర్స్ యూనియన్ సిఐటియు, భద్రాద్రి కార్ ఓనర్ అండ్ డ్రైవర్స్ యూనియన్స్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పులిహోర, మజ్జిగ, పానకం, వడపప్పు, భోజన కార్యక్రమాలు సుమారు 5వేల మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టర్ వీరయ్య, నాగభూషణం, నరసింహాచారి, మధుసూదనా చారి, అప్పారి రాము, రాజబాబు, సిహెచ్.రమేష్, అన్నవరం, రామాంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు. ఇంకా గ్రామపంచాయతీ ఏరియా గల శ్రీరామసేన, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# రామయ్య సేవలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
గత పుష్కరకాలంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థలు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రామ భక్తులకు సేవ చేయడం సాక్షాత్తు శ్రీరాముడికి సేవ చేయడం ఒకటేనని మేమందరం భావిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల దాహార్తిని తీర్చడం కోసం భద్రాచలం బస్టాండ్‌లో డిపో మేనేజర్ నరసింహారావు, డాక్టర్ గిరీష్ చేతుల మీదుగా ప్రారంభింపబడిన మజ్జిగ, మంచినీటి ప్యాకెట్ల వితరణ కేంద్రం ద్వారా, అలాగే రామాలయం దగ్గరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంటిలెజెన్స్ ఏఎస్‌పి సాయిబాబా చేతుల మీదుగా ప్రారంభింపబడిన మజ్జిగ, మంచినీటి ప్యాకెట్ల వితరణ జరిగింది. ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా దాదాపు 50వేల మజ్జిగ ప్యాకెట్లు, 50వేల మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉడత భక్తిగా భక్తులకు సేవ చేసుకోవడం ఆ శ్రీరామచంద్రుడు తమకు ఇచ్చిన ఓ చిరు అవకాశంగా భావిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్స్ జంగాల మంజుల, రాజేంద్రప్రసాద్, రమేష్, బాబురావు, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొని శ్రీరాముని సేవలో తరించారు.

